**విలేకరులు కావలెను**
తెలుగు రాష్ట్రాలలో ప్రజా ఆదరణ పొందుతున్న ప్రజా ముద్ర న్యూస్ ఛానల్ మరియు పత్రిక నందు పనిచేయుటకు అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు మరియు మండలాలు వారీగా రిపోర్టర్స్ (విలేకర్లు) కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించండి
95738 00809

ప్రజా ముద్ర
తెలుగు డిజిటల్ దినపత్రిక
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం!
PRAJA MUDRA NEWS
Follow /
సంపుటి: 01 సంచిక: 322 సంపాదకులు కె. నరేష్ కుమార్ 23 గురువారం జులై 2026 పేజీలు: 8 వెల: రూ. 3/-
Published from , Nizamabad, Hyderabad, Rangareddy, Warangal, Medak, Mahabub Nagar, Mahabubabad, Khammam, Karimnagar, Nalgonda, Adilabad

# హస్తం నిరసనలు... కమలం కౌంటర్లు

**ఢిల్లీ అరెస్ట్‌ల సెగ...హైదరాబాద్‌లో హైడ్రామా**
**సమరానికి సై అన్న ఇరుపక్షాలు**
**విఫలమైన పోలీసుల ముందస్తు అంచనా**
**నెక్లెస్ రోడ్ నుంచి గాంధీ భవన్ వరకు కాంగ్రెస్ - బీజేపీ రచ్చ**
**లోక్ భవన్ ముట్టడి భగ్నం... గాంధీ భవన్ వద్ద ఉద్రిక్తత**
**పీసీసీ చీఫ్, మంత్రుల అరెస్ట్... నాంపల్లి వద్ద తీవ్ర ఉద్రిక్తత**

ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్‌ను నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కాంగ్రెస్ నిరసనకు పోటీగా బీజేపీ శ్రేణులు నాంపల్లిలోని గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించడంతో ఇరు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

2



# విద్యార్థుల భవిష్యత్తుపై రాజీపడేది లేదు

## రాహుల్, ప్రియాంకల అరెస్ట్ ప్రజాస్వామ్య విరుద్ధం



**ప్రశ్నపత్రం లీకేజీపై కొడంగల్‌లో నిరసన జ్వాల**
**కేంద్రం వైఖరిని ఎండగట్టిన సీఎం రేవంత్**
**అదుపులోకి తీసుకున్న విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలి**
**ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన రాజ్యాంగబద్ధ హక్కు**
**కొడంగల్‌లో భారీ నిరసన..**
**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి డిమాండ్**

కొడంగల్ (ప్రతినిధి):జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో బాధితులకు మద్దతుగా నిరసన తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా శాంతియుత నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని, దానిని హరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని ఆయన మండిపడ్డారు. ఈ వికృత చర్యకు నిరసనగా వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరిపై విరుచుకుపడ్డారు.

**అణచివేత చర్యలు తగవు:**
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నపత్రం లీకేజీ వల్ల నష్టపోయిన లక్షలాది మంది విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం దారుణమని అన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, నాయకులపై పోలీసులు బలప్రయోగం చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ప్రజల

మిగతా 2లో




# ప్రధాన్ అసమర్థుడు, అవినీతిపరుడు

**నెలకు ఒక పేపర్ లీక్... కోట్లాది విద్యార్థుల జీవితాలతో ఆటలు**
**నీట్ కోచింగ్‌పై రూ. 1.32 లక్షల కోట్లు**
**విద్యా బడ్జెట్‌కు సమానంగా ఏటా ఖర్చు...**
**పేదలకు ఎడ్యుకేషన్ దూరం చేస్తున్న ప్రభుత్వం**
**పోలీసుల నెట్టివేతపై రాహుల్ గాంధీ నిర్భయ స్పందన**
**నాపై దాడి ముఖ్యం కాదు... విద్యార్థుల భవిష్యత్తే ప్రాధానం**

**న్యూఢిల్లీ జులై 22:** దేశంలోని విద్యా వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా లోపభూయిష్టంగా మార్చేసిందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శించారు. గత పదేళ్లలో దేశంలో కనీసం 152 ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని, అయితే ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ నిందితులకు శిక్ష పడలేదని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, బుధవారం ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చేస్తున్న డిమాండ్లు ఎంతో న్యాయమైనవని స్పష్టం చేశారు.

**విద్యాశాఖ మంత్రి ప్రధాన్ రాజీనామా చేయాలి**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అసమర్థుడు, అవినీతిపరుడని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మన దేశానికి అతిపెద్ద ఆస్తి అయిన విద్యా వ్యవస్థను కేంద్ర మంత్రి నాశనం చేస్తున్నారు. విద్యార్థులు ఆయన రాజీనామాను డిమాండ్ చేస్తున్నారు, ఇది పూర్తిగా సమంజసమైనది. ఈ మొత్తం గందరగోళానికి ఆయన ప్రతీకగా నిలిచారు. ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలి" అని రాహుల్ డిమాండ్ చేశారు.

**నెలకు ఒక లీక్... కోట్లాది మందికి అన్యాయం!**
గత పదేళ్ల లెక్కలను బయటపెడుతూ,

మిగతా 2లో



# కేంద్రం, పోలీసులకు హైకోర్టు నోటీసులు

**పార్లమెంట్ మార్చ్‌పై లాఠీఛార్జ్**
**జంతర్ మంతర్ నిరసన ఘర్షణ**
**ఢిల్లీ హైకోర్టులో పిల్...**
**కేంద్రానికి 4 వారాల గడువు**

2

# 16 ఏళ్ల తర్వాత భారత్‌కు



2

**ఐపీఎల్ సృష్టికర్త లలిత్ మోదీ సంచలన ప్రకటన!**
**ఈడీ కేసులో బిగ్ రిలీఫ్ క్లీన్ చిట్ ఇచ్చిన అప్పీలేట్ ట్రైబ్యునల్**
**'నా నిరపరాధిత్వం రుజువైంది'**
**మాతృభూమికి తిరిగిరానున్న లలిత్ మోదీ**



# లాఠీఛార్జ్ అమానుషం

**కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం**
**25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రం ఆటలు..**
**21 మంది మరణాలకు సమాధానమేది?**
**విద్యార్థుల రక్తపు చుక్కకు ఓటుతోనే సమాధానం**
**శాంతియుత నిరసనలపై బలప్రయోగం ప్రజాస్వామ్యానికే మచ్చ**

2

# ఎల్‌నినోపై సర్కార్ సైన్స్ పోరు

## 27 మంది నిపుణులతో కార్యాచరణ

**రాష్ట్రంలో 30% వర్షపాతం లోటు**
**23 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు**
**ప్రజాభవన్‌లో డాక్టర్ జి. చిన్నారెడ్డి అధ్యక్షతన బహుళశాఖ నిపుణుల సమావేశం**
**వ్యవసాయం, అనుబంధ రంగాల పరిరక్షణే లక్ష్యంగా తక్షణ, దీర్ఘకాలిక ప్రణాళికలు**
**ఐఎమ్‌డీ, ఇక్రిసాట్, క్రిడా సహా 15కు పైగా పరిశోధనా సంస్థల భాగస్వామ్యం**



హైదరాబాద్ (ముఖ్య ప్రతినిధి):రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులు, వర్షాభావ ప్రభావాన్ని సమగ్రంగా అంచనా వేసి, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు శాస్త్రీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించే నిమిత్తం ఏర్పాటైన 27 మంది సభ్యుల బహుళశాఖ నిపుణుల కమిటీ తొలి సమావేశం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.
వాతావరణ మార్పుల నేపథ్యంలో ముందస్తు సన్నద్ధత, శాస్త్రీయ విశ్లేషణ అత్యంత ఆవశ్యకమని భావించి ఈ నిపుణుల

మిగతా 2లో

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

**మంత్రి పొన్నం ప్రభాకర్**
**'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులతో ముఖాముఖి..**
**సమస్యల పరిష్కారానికి హామీ**

2



రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, మౌలిక సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ప్రాధాన్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా ఇందిరానగర్‌లోని బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టల్‌లో నిర్వహించిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హాస్టల్ విద్యార్థులతో నేరుగా ముఖాముఖిగా మాట్లాడారు.

## విద్యార్థుల భవిష్యత్తుపై రాజీపడేది లేదు

గొంతును అణచివేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్యంలో సాగవని హెచ్చరించారు.

పారదర్శకత పాటించాలి: నిరసనల సందర్భంగా అదుపులోకి తీసుకున్న విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, వారు ఉన్న ప్రదేశంపై అధికారులు పూర్తి పారదర్శకత పాటించాలని, వారి పట్ల సున్నితంగా వ్యవహరించాలని సూచించారు.

విద్యార్థుల పక్షాన పోరాటం ఆగదు:

అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడటంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వెనకడుగు వేయదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కులు, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని తేల్చి చెప్పారు.

భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు:

కొడంగల్‌లో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై తక్షణమే ఉన్నత స్థాయి సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులైన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

## ప్రధాన్ అసమర్థుడు, అవినీతిపరుడు

"పదేళ్లలో 152 సార్లు పేపర్లు లీక్ అయ్యాయి. అంటే సగటున నెలకు ఒక పేపర్ లీక్ అయింది. దీనివల్ల దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైంది. కానీ ఏ ఒక్క లీకేజీలోనూ జవాబుదారీతనం లేదు, ఎవరికీ శిక్ష పడలేదు" అని ఎద్దేవా చేశారు.

విద్యా వ్యవస్థ కేవలం ధనికుల కోసమే!

దేశంలో విద్య సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయిందని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. "నీట్ కోచింగ్ కోసం దేశవ్యాప్తంగా అభ్యర్థులు ఏటా రూ. 1.32 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారు. మన దేశ వార్షిక విద్యా బడ్జెట్ (రూ. 1.4 లక్షల కోట్లు)తో ఇది దాదాపు సమానం. ఈ లోపభూయిష్ట విధానాల వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. ప్రస్తుత వ్యవస్థ కేవలం ధనికులకే అనుకూలంగా మారింది" అని ధ్వజమెత్తారు.

**నాపై దాడి ముఖ్యం కాదు... విద్యార్థుల భవిష్యత్తే ప్రాధానం!**

ప్రధాని మోదీ నివాసం వద్ద ధర్నా సందర్భంగా పోలీసులు తనతో దురుసుగా ప్రవర్తించడంపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, "కొన్ని పిడిగుద్దుల గురించి గానీ, నా పట్ల ప్రభుత్వం ఎలా వ్యవహరించింది అనే దాని గురించి గానీ నేను పట్టించుకోను. అది నాకు ముఖ్యం కాదు... విద్యార్థుల డిమాండ్లు, వారి భవిష్యత్తు మాత్రమే నాకు ప్రాధానం" అని స్పష్టం చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యత వహించి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు.

## కేంద్రం, ఢిల్లీ పోలీసులకు హైకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ జులై 22:నీట్ పేపర్ లీక్ అంశంపై పార్లమెంట్ మార్చ్ నిర్వహించిన విద్యార్థులు, ఉద్యమకారులపై ఢిల్లీ పోలీసులు జరిపిన లాఠీఛార్జ్ వ్యవహారం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనలో పోలీసుల తీరును తీవ్రంగా తప్పుబడుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై నాలుగు వారాల్లోగా పూర్తిస్థాయి సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ఢిల్లీ పోలీసులను ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది.

**హెచ్చరికలు లేకుండానే లాఠీఛార్జ్... పిల్‌లో తీవ్ర ఆరోపణలు**

ప్రముఖ సీనియర్ న్యాయవాదులు ఎన్. హరిహరణ్, గోపాల్ శంకరనారాయణన్, వికాస్ సింగ్‌లు ఈ పిల్ దాఖలు చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఉద్యమకారులపై పోలీసులు ఎటువంటి ముందస్తు హెచ్చరికలు చేయకుండానే అకస్మాత్తుగా లాఠీఛార్జ్ చేశారని, భాష్పవాయు గోళాలు ప్రయోగించారని కోర్టుకు తెలిపారు. పోలీసుల నిర్లక్ష్యపూరిత వైఖరి వల్లే ర్యాలీ హింసాత్మకంగా మారిందని, మహిళా ఆందోళనకారులపై కూడా పోలీసులు వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు.

**సీసీటీవీ, బాడీ క్యామ్ ఫుటేజ్ భద్రపరచాలి!**

ఈ పిల్‌పై ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తేజాస్ కరియాలతో కూడిన ద్విసభ్య బెంచ్ సుదీర్ఘంగా విచారణ జరిపింది. ఆ రోజు జరిగిన పరిణామాలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్, వీడియోగ్రఫీ మరియు పోలీసుల బాడీ క్యామ్ ఫుటేజ్ వంటి కీలక ఆధారాలన్నింటినీ భద్రపరచాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించింది. కేంద్రం, పోలీసులు ఇచ్చే జవాబుల ఆధారంగా పిటిషనర్లు అవసరమైతే రీజాయిండర్లు దాఖలు చేయవచ్చని సూచించింది.

**నేపథ్యం ఇదే...**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రముఖ పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్ జంతర్ మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. పోలీసులు ఆయనను బలవంతంగా ఆస్పత్రికి తరలించడాన్ని నిరసిస్తూ, సీజేపీ ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ జరిగింది. ఈ క్రమంలో పోలీసులు, ఆందోళనకారుల మధ్య జరిగిన ఘర్షణల్లో పలువురు విద్యార్థులతో పాటు భద్రతా సిబ్బంది కూడా గాయపడ్డారు.ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం మరియు పోలీసుల తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. కేసు తదుపరి విచారణను హైకోర్టు సెప్టెంబర్ 11వ తేదీకి వాయిదా వేసింది.

## 16 ఏళ్ల తర్వాత భారత్‌కు

లండన్ / న్యూఢిల్లీ :ఇండియన్ ప్రీమియర్ లీగ్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ సుదీర్ఘ కాలం తర్వాత మళ్ళీ భారత్‌లో అడుగుపెట్టబోతున్నారు. దాదాపు 16 ఏళ్ల విరామం తర్వాత తాను తిరిగి మాతృభూమికి రానున్నట్లు ఆయనే స్వయంగా ప్రకటించారు. 2009లో దక్షిణాఫ్రికాలో నిర్వహించిన ఐపీఎల్ టోర్నీకి సంబంధించిన ఫారిన్ ఎక్స్ఛేంజ్ కేసులో అప్పీలేట్ ట్రైబ్యునల్ తనకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌కు రానున్నట్లు చెప్పారు.

**ఈడీ ఆరోపణలకు ఆధారం లేదు!**

2009లో సార్వత్రిక ఎన్నికల కారణంతో ఐపీఎల్‌ను దక్షిణాఫ్రికాలో నిర్వహించారు. ఆ సమయంలో జరిగిన విదేశీ నిధుల బదిలీల్లో నిబంధనలు ఉల్లంఘించారంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లలిత్ మోదీపై కేసు నమోదు చేసింది. అయితే, ఈ నిధుల బదిలీలు 'కరెంట్ అకౌంట్' లావాదేవీల కిందకే వస్తాయని, 'క్యాపిటల్ అకౌంట్' లావాదేవీలు కాదని విచారణలో ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. ఈడీ చేసిన ఆరోపణలకు సరైన ఆధారం లేదని తేల్చిచెప్పిన ట్రైబ్యునల్... లలిత్ మోదీపై విధించిన ప్రధాన జరిమానాలను, ఆరోపణలను పూర్తిగా రద్దు చేసింది.ఈ తీర్పుపై లలిత్ మోదీ హర్షం వ్యక్తం చేశారు. "16 ఏళ్లుగా నేను చెబుతున్నదే నిజమని ఈ తీర్పుతో నిరూపితమైంది. ఐపీఎల్ అభివృద్ధే నా ఏకైక లక్ష్యంగా పనిచేశాను... ఇప్పుడు ఆ వివాదాస్పద అధ్యాయం ముగిసింది. అక్టోబర్‌లో నా కుమార్తెకు బిడ్డ పుట్టిన తర్వాత భారత్‌కు తిరిగి రావాలని భావిస్తున్నాను" అని తెలిపారు.

**2010 నుంచి సుదీర్ఘ నిరీక్షణ**

2010లో తీవ్ర ఆర్థిక అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటూ భారత్‌ను విడిచిపెట్టిన లలిత్ మోదీపై ఈడీతో పాటు బీసీసీఐ, ఆదాయపు పన్ను శాఖలు కూడా పలు విచారణలు చేపట్టాయి. అప్పటి నుంచి లండన్‌లో నివాసముంటున్న ఆయనకు, తాజా ట్రైబ్యునల్ తీర్పుతో మళ్లీ భారతదేశానికి తిరిగి వచ్చేందుకు మార్గం సుగమమైంది.

## హస్తం నిరసనలు... కమలం కౌంటర్లు

**హైదరాబాద్ (స్పెషల్ రిపోర్ట్):** ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్‌ను నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కాంగ్రెస్ నిరసనకు పోటీగా బీజేపీ శ్రేణులు నాంపల్లిలోని గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించడంతో ఇరు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

**వీధుల్లో రచ్చ... కర్రలతో పరస్పర దాడులు**

నగరంలో ఒకవైపు కాంగ్రెస్ ర్యాలీ సాగుతుండగా, బీజేపీ కార్యకర్తలు పోటీగా గాంధీ భవన్ వైపు దూసుకువచ్చారు. ఇరు పార్టీల శ్రేణులు ఎదురెదురుపడటంతో వాగ్వాదం కాస్తా భౌతిక దాడులకు దారితీసింది. కార్యకర్తలు కర్రలతో పరస్పరం దాడులకు దిగడంతో పరిస్థితులు క్షణాల్లో అదుపు తప్పాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి, ఉద్రిక్తతను అదుపు చేసేందుకు లాఠీఛార్జ్ చేసి ఇరు వర్గాల కార్యకర్తలను చెదరగొట్టారు. ఈ క్రమంలో జరిగిన తోపులాట మరియు దాడిలో వార్తలను కవర్ చేస్తున్న ఓ ప్రైవేట్ న్యూస్ రిపోర్టర్ తలకు తీవ్ర గాయమైంది. వెంటనే స్పందించిన తోటి విలేకరులు, పోలీసులు ఆయనను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

**నేతల అరెస్ట్.. లోక్ భవన్ ర్యాలీ భగ్నం**

అంతకుముందు, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ లోక్ భవన్ ముట్టడికి బయలుదేరింది. అయితే ముందస్తు సమాచారంతో అలర్ట్ అయిన పోలీసులు ర్యాలీని మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. నిరసన తెలుపుతున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ సహా పలువురు ముఖ్య నేతలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**నాంపల్లి వద్ద భారీ బందోబస్తు**

మరోవైపు బీజేపీ కార్యకర్తలు గాంధీ భవన్ వైపు వెళ్లకుండా పోలీసులు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్రస్థాయిలో నెట్టివేతలు, వాగ్వాదం చోటుచేసుకున్నాయి. పాతబస్తీ, నాంపల్లి మరియు నెక్లెస్ రోడ్ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు బలగాలను మోహరించి భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ ఘర్షణల కారణంతో రాజధానిలోని పలు ప్రధాన మార్గాల్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## రైతన్నకు అండగా కేంద్రం

న్యూఢిల్లీ జులై 22: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.. ఎన్డీఏ ఎంపీల బృందంతో కలిసి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ రైతాంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, వ్యవసాయ రంగ అభివృద్ధి మరియు కేంద్ర ప్రభుత్వ సహకారంపై సుదీర్ఘంగా చర్చించారు.

**సాగు భారం తగ్గించాలి... సబ్సిడీలు పెంచాలి!**

ప్రస్తుతం పంటల సాగులో పెట్టుబడి వ్యయాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ఇది రైతులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతోందని అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు సాగు ఖర్చులు తగ్గించేలా కేంద్రం అదనపు సపోర్ట్ అందించాలని కోరారు. ముఖ్యంగా యంత్రాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్స్‌పై కేంద్రం నుంచి ప్రత్యేక ప్రోత్సాహక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**గిట్టుబాటు ధరలు... మార్కెటింగ్ సదుపాయాలు**

మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తాము పండించిన ఉత్పత్తులకు మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే రైతుల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఏపీలో అమలు చేస్తున్న పథకాలకు కేంద్రం నుంచి తగిన భాగస్వామ్యం, నిధుల సహకారం ఉండాలని విజ్ఞప్తి చేశారు.

**కేంద్రం సానుకూల స్పందన**

రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలను సానుభూతితో పరిశీలించి, తగిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వ సమన్వయంతో రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంపై ఇరు వర్గాలు ఏకీభవించాయి. పలువురు ఎన్డీఏ ఎంపీలు కూడా పాల్గొని ఏపీ వ్యవసాయ రంగానికి మద్దతుగా మాట్లాడారు.

## పచ్చదనమే భావితరాల బాధ్యత

మచిలీపట్నం జులై 22:పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల పని మాత్రమే కాదని, ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం 13వ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నిర్వహించిన విస్తృత మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మరియు స్థానిక నాయకులతో కలిసి నాటి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'హరితాంధ్ర' లక్ష్యానికి తమ వంతు సహకారాన్ని అందించారు.

**నాటడమే కాదు... సంరక్షించడమూ ముఖ్యం!**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి పెద్దవి చేసేంతవరకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే భూతాపం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించి ప్రకృతి సమతుల్యతను కాపాడుకోగలమని చెప్పారు. చెట్లు పెరగడం వల్ల వర్షపాతం పెరగడమే కాక, గాలి నాణ్యత మెరుగుపడి జీవవైవిధ్యం పరిరక్షించబడుతుందని వివరించారు.

**నిరంతర హరిత ఉద్యమం**

ప్రతి కుటుంబం కనీసం కొన్ని మొక్కలనైనా నాటి దత్తత తరహాలో పెంచాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. హరిత వాతావరణ నిర్మాణం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని కొల్లు రవీంద్ర పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

హనుమకొండ (ప్రతినిధి):రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, మౌలిక సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ప్రాధాన్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా ఇందిరానగర్‌లోని బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టల్‌లో నిర్వహించిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి హాస్టల్ విద్యార్థులతో నేరుగా ముఖాముఖిగా మాట్లాడారు. వారి చదువు, వసతి, భోజనం, ఇతర అవసరాలు మరియు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు.

**ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి:**

విద్యార్థులను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ లి లక్ష్య సాధన: విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, వారికి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. యువత విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో రాణించడమే రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు.

**హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పన:**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో అన్ని రకాల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ చదువుకోవడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నామని అన్నారు. విద్యార్థుల అభిప్రాయాలు, సూచనలను సేకరించి తగు నిర్ణయాలు తీసుకునేందుకు 'ఛాత్రోంకి గూంజ్' వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వెల్లడించారు.ఈ ముఖాముఖి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు విద్యార్థులతో కలిసి చర్చల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు): నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్‌నినోపై తెలంగాణ సర్కార్ సైన్స్ పోరు




కమిటీని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

రంగంలోకి దిగ్గజ పరిశోధనా సంస్థలు:

జులై 17న జరిగిన కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ ఉన్నత స్థాయి కమిటీ రూపుదిద్దుకుంది. ఇందులో దేశీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థల ప్రతినిధులు భాగస్వాములయ్యారు:

పరిశోధనా సంస్థలు: భారత వాతావరణ శాఖ , ఇక్రిసాట్ , కేంద్ర వర్షాధార వ్యవసాయ పరిశోధనా సంస్థ, నాబార్డ్

విశ్వవిద్యాలయాలు: రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాలు.

జాతీయ కేంద్రాలు: చిరుధాన్యాల పరిశోధనా సంస్థ , నూనెగింజల పరిశోధనా సంస్థ

ప్రభుత్వ ఏజెన్సీలు: మార్క్‌ఫెడ్, ఆయిల్‌ఫెడ్, జాతీయ విత్తన సంస్థ, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మొదలైన విభాగాల నిపుణులు సభ్యులుగా ఉన్నారు.

రాష్ట్రంలో వర్షాభావ చిత్రం (గణాంకాలు):

సమావేశంలో డాక్టర్ జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను వివరించారు:

30% వర్షపాతం లోటు: ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే 30 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది.

23 జిల్లాల్లో కరువు ఛాయలు: రాష్ట్రంలోని 10 జిల్లాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఏకంగా 23 జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.

ఎల్‌నినో శాస్త్రీయ నేపథ్యం: మధ్య, తూర్పు ప్రశాంత మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు వరుసగా పెరగడం వల్ల ఏర్పడిన 'ఎల్‌నినో' ప్రభావంతోనే నైరుతి రుతుపవనాలు బలహీనపడి వర్షాలు తగ్గాయని స్పష్టం చేశారు.

ముందస్తు ప్రణాళికలు -- భవిష్యత్ కార్యాచరణ:

వర్షాభావం తీవ్రంగా ఉన్న జిల్లాలు, మండలాల వారీగా పంటల సాగు విస్తీర్ణం, నీటి లభ్యత గణాంకాలను సేకరించి శాస్త్రీయ విశ్లేషణకు సిద్ధం చేసినట్లు చిన్నారెడ్డి తెలిపారు. కమిటీ ఇచ్చే సిఫార్సుల ఆధారంగా ప్రభుత్వం రైతులకు తక్షణ ఉపశమన చర్యలతో పాటు, దీర్ఘకాలిక ప్రణాళికలను అమలు చేస్తుందని చెప్పారు.

"ప్రకృతి వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం, నీరు, విద్యుత్‌ను పొదుపు చేయడం మన అందరి బాధ్యత. సమన్వయ పాలన, శాస్త్రీయ విశ్లేషణ ద్వారా ఎల్‌నినో సవాళ్లను తెలంగాణ సమర్థంగా ఎదుర్కొంటుంది."

--- డాక్టర్ జి. చిన్నారెడ్డి, ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక మండలి

## నీట్ విద్యార్థులపై లాఠీఛార్జ్ అమానుషం

హైదరాబాద్ (ముఖ్య ప్రతినిధి):నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు దారుణంగా లాఠీఛార్జ్ చేయడాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. ఒకవైపు పరీక్షను సక్రమంగా నిర్వహించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం, మరోవైపు తమ భవిష్యత్తు కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై దాష్టీకానికి పాల్పడటం అత్యంత అమానుషమని ధ్వజమెత్తారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారత్‌లో విద్యార్థినులను రోడ్లపై పరుగులు పెట్టించి రక్తం వచ్చేలా కొట్టడం దేశ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై దిగజార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**25 లక్షల మంది జీవితాలతో చెలగాటం:**

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడూ, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారునీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడింది.మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఇప్పటివరకు 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ మరణాలకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై జులుం ప్రదర్శించడం, బలప్రయోగం ద్వారా గొంతు నొక్కాలని చూడటం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధమని అన్నారు.

**ఓటు రూపంలో సమాధానం చెప్తారు:**

విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యాన్ని చూసి దేశ ప్రజలంతా నిశ్చేష్టులయ్యారని కవిత అన్నారు."విద్యార్థులపై విరిగిన ప్రతి లాఠీకి, వారు చిందించిన ప్రతి రక్తపు చుక్కకు రాబోయే రోజుల్లో దేశ ప్రజలు ఓటు రూపంలోనే సరైన సమాధానం చెప్తారు. ఈ అణచివేత వైఖరిని ప్రజలు ఎన్నటికీ మరచిపోరు."

**కేంద్రానికి డిమాండ్లు:** నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యులైన సూత్రధారులను వెంటనే గుర్తించి వారిపై అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రాణాలు కోల్పోయిన 21 మంది విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలి. లి సోనం వాంగ్‌చుక్ ఆరోగ్యం: విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే బులెటిన్ విడుదల చేయాలి.దేశ భవిష్యత్తుకు విద్యార్థులే మూలస్తంభాలని, వారి ఆకాంక్షలను గౌరవిస్తూ సమస్యలను పరిష్కరించాలే తప్ప అణచివేత ధోరణి సరైనది కాదని కవిత హితవు పలికారు.

# ఏఐ యుగం.. భయం వద్దు...

## సంపాదకీయం

ప్రపంచం ప్రస్తుతం కృత్రిమ మేధ యుగంలో వేగంగా అడుగులు వేస్తోంది. కొన్ని సంవత్సరాల క్రితం ఊహకే పరిమితమైన అనేక సంక్లిష్ట పనులను నేడు యంత్రాలు క్షణాల్లో పూర్తి చేస్తున్నాయి. విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, బ్యాంకింగ్, రవాణా, మీడియా, వినోదం వంటి దాదాపు ప్రతి రంగంలోనూ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిణామాలు మానవ జీవితాన్ని సులభతరం చేస్తున్నప్పటికీ, ఉద్యోగాల భవిష్యత్తు, మానవ నైపుణ్యాల ప్రాధాన్యంపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మార్పులను చూసి భయపడకుండా, వాటికి అనుగుణంగా మనల్ని మనం తీర్చిదిద్దుకోవడం అత్యవసరంగా మారింది.

**మేధో పనుల్లో యంత్రాల వేగం**

గతంలో యంత్రాలు కేవలం శారీరక శ్రమను మాత్రమే తగ్గించేవి. కానీ ఇప్పుడు సమాచారాన్ని విశ్లేషించడం, నివేదికలు తయారు చేయడం, భాషలను అనువదించడం, చిత్రాలు రూపొందించడం, లెక్కలు వేయడం మరియు సాఫ్ట్‌వేర్ కోడింగ్ చేయడం వంటి మేధో సంబంధిత పనులను కూడా అత్యంత వేగంగా నిర్వహిస్తోంది. దీనివల్ల కొన్ని సాంప్రదాయ ఉద్యోగాలపై ప్రభావం పడుతున్నప్పటికీ, మరోవైపు పూర్తిగా కొత్త రకం అవకాశాలు పుట్టుకొస్తున్నాయి. చరిత్రను పరిశీలిస్తే ప్రతి సాంకేతిక విప్లవం పాత పనుల్లో మార్పులు తెచ్చినా, కొత్త రంగాలకు తలుపులు తెరిచింది. కాబట్టి కృత్రిమ మేధను ఉద్యోగాల అంతానికి సంకేతంగా కాకుండా, ఉద్యోగాల స్వరూపాన్ని మార్చే శక్తిగా చూడాలి.

**విద్యా వ్యవస్థలో సమూల మార్పుల అవసరం**

ఈ మార్పుల నేపథ్యంలో విద్యా వ్యవస్థలో కూడా విప్లవాత్మక మార్పులు అవసరమవుతున్నాయి. కేవలం పాఠ్యపుస్తకాల్లోని విషయాలను కంఠస్థం చేయడం భవిష్యత్తుకు సరిపోదు. సమస్యలను విశ్లేషించే సామర్థ్యం, సృజనాత్మక ఆలోచన, నూతన పరిష్కారాలను కనుగొనే నైపుణ్యం, సమర్థవంతమైన సంభాషణ మరియు బృందంతో కలిసి పనిచేసే నైపుణ్యాలు మరింత విలువైనవిగా మారుతున్నాయి. విద్యాసంస్థలు విద్యార్థులను కేవలం పరీక్షలకే పరిమితం చేయకుండా, ప్రాక్టికల్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మరియు పరిశోధనా దృక్పథం పెంపొందించే దిశగా అడుగులు వేయాలి.

**నిరంతర అభ్యాసమే శ్రీరామరక్ష**

ఉద్యోగ రంగంలో ఉన్నవారికి కూడా నిరంతర అభ్యాసం (ాఱటవ-శ్రీశీఅస్త్ర ాముఘతీఅఱఅస్త్ర) తప్పనిసరిగా మారింది. ఒకసారి నేర్చుకున్న విద్యతో జీవితాంతం ఉద్యోగం కొనసాగించే రోజులు పోయాయి. సాంకేతికత మారినప్పుడల్లా కొత్త నైపుణ్యాలను అలవర్చుకోవడం, అవసరమైన శిక్షణ పొందడం అత్యంత ఆవశ్యకం. సంస్థలు కూడా తమ ఉద్యోగులకు క్రమం తప్పకుండా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ మార్పులకు సిద్ధం చేయాలి. 'ఉద్యోగ భద్రత కంటే నైపుణ్య భద్రతే ముఖ్యం' అనే భావనను సమాజం అంగీకరించాలి.



**మానవ విలువలకూ, నైతికతకూ ప్రత్యామ్నాయం లేదు**

కృత్రిమ మేధ ఎంత అభివృద్ధి చెందినా, మనిషికి మాత్రమే ఉన్న కొన్ని ప్రత్యేక లక్షణాలను అది భర్తీ చేయలేదు. మానవీయత, భావోద్వేగాలను అర్థం చేసుకోవడం, నైతిక నిర్ణయాలు తీసుకోవడం, సృజనాత్మకత, నాయకత్వం మరియు బాధ్యతాయుత ఆలోచనల్లో మనిషి పాత్ర ఎప్పటికీ కీలకే. వైద్యుడు రోగితో మాట్లాడే తీరు, ఉపాధ్యాయుడు విద్యార్థిలో ఆత్మవిశ్వాసం నింపే విధానం, న్యాయమూర్తి సామాజిక కోణాలను పరిగణనలోకి తీసుకుని తీర్పు ఇవ్వడం వంటి అంశాల్లో మానవ విలువల స్థానాన్ని యంత్రాలు భర్తీ చేయలేవు.

అదే సమయంలో, వినియోగం పెరుగుతున్న కొద్దీ డేటా భద్రత, తప్పుడు సమాచార వ్యాప్తి, యంత్రాల నిర్ణయాల్లో పారదర్శకత లోపం వంటి నైతిక సవాళ్లు పెరుగుతున్నాయి. అందువల్ల సాంకేతిక అభివృద్ధితో పాటు బాధ్యతాయుత వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు కలిసి స్పష్టమైన విధానాలు రూపొందించి ప్రజల్లో డిజిటల్ అవగాహన పెంచాలి.

**భారత్‌కు బంగారు భవిష్యత్తు**

యువ జనాభా అధికంగా ఉన్న భారతదేశానికి కృత్రిమ మేధ ఒక గొప్ప అవకాశం. మన యువతకు సరైన నైపుణ్య శిక్షణ, నాణ్యమైన విద్య, పరిశోధనలకు ప్రోత్సాహం అందిస్తే ప్రపంచ సాంకేతిక రంగంలో భారత్ మరింత కీలక స్థానాన్ని సంపాదిస్తుంది. గ్రామీణ ప్రాంతాలకూ సాంకేతిక విద్యను విస్తరించి 'డిజిటల్ అంతరాన్ని' తగ్గించడం కూడా అంతే ముఖ్యం.

**ముగింపు**

కృత్రిమ మేధను ప్రత్యర్థిగా కాకుండా సహాయకుడిగా స్వీకరించినప్పుడే నిజమైన ప్రయోజనం లభిస్తుంది. పునరావృతమయ్యే రొటీన్ పనులను యంత్రాలకు అప్పగించి, సృజనాత్మకత, పరిశోధన, ఆవిష్కరణల వైపు మనిషి దృష్టి సారించాలి. కృత్రిమ మేధ యుగం మనిషి పాత్రను తగ్గించే కాలం కాదు... కొత్తగా నిర్వచించే కాలం! యంత్రాల వేగాన్ని మానవ విలువలతో సమతుల్యం చేస్తూ భవిష్యత్తుకు సిద్ధమవడమే నేటి సమాజం ముందున్న అత్యంత ముఖ్యమైన బాధ్యత.

## అజిత్ దాదా పవార్‌కు నివాళి

### న్యూఢిల్లీలో చిత్రపటానికి పుష్పాంజలి అర్పించిన పీయూష్ గోయల్
### మహారాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడిన కేంద్ర మంత్రి
### ఆయన కృషి చిరస్మరణీయమని వ్యాఖ్య



న్యూఢిల్లీ, జూలై 22 : మహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ దాదా పవార్ జయంతి సందర్భంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ న్యూఢిల్లీలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రజాసేవను స్మరించుకుంటూ గౌరవ నివాళులు అర్పించారు. మహారాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అజిత్ దాదా పవార్ అందించిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పీయూష్ గోయల్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ప్రజా జీవితంలో ఆయన పోషించిన పాత్ర విశేషమని కొనియాడారు. అజిత్ దాదా పవార్ అభివృద్ధి దృక్పథం, ప్రజల సంక్షేమం కోసం చేసిన కృషి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుల సేవలను గుర్తు చేసుకోవడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మహారాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుల సేవలను గుర్తుచేసే ఇటువంటి కార్యక్రమాలు యువతకు స్ఫూర్తినిస్తాయని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలనే సందేశాన్ని ఇవి అందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ సామాజిక మాధ్యమం ద్వారా కూడా తన నివాళి సందేశాన్ని పంచుకున్నారు. మహారాష్ట్ర అభివృద్ధికి అంకితమైన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని, ఆయన కృషి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

హైదరాబాద్, జూలై 22: సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాల్లో పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు సూచించారు. సైబర్ మోసగాళ్లు ఫోన్ కాల్స్, సందేశాలు, సామాజిక మాధ్యమాలు, నకిలీ వెబ్‌సైట్ల ద్వారా ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులు పంపే లింకులు, సందేశాలు, దరఖాస్తులు లేదా బహుమతుల పేరుతో వచ్చే ఆఫర్లను నమ్మవద్దని పోలీసులు హెచ్చరించారు. ముఖ్యంగా బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం కార్డు సంఖ్య, సీవీవీ, సంకేతపదాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు.

సైబర్ మోసాలకు గురికాకుండా ఉండాలంటే అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డిజిటల్ లావాదేవీల సమయంలో అధికారిక వెబ్‌సైట్లు, ధ్రువీకరించిన దరఖాస్తులనే ఉపయోగించాలని సూచించారు.

# స్కోప్జేలో గాంధీ విగ్రహావిష్కరణ

స్కోప్జే, జూలై 22 : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉత్తర మాసిడోనియా అధ్యక్షురాలు గోర్డానా సిల్జనోవ్‌స్కా-డావ్‌కోవా కలిసి స్కోప్జే మ్యూజియంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం భారత్--ఉత్తర మాసిడోనియా ద్వైపాక్షిక సంబంధాలకు మరింత బలాన్ని చేకూర్చే సందర్భంగా నిలిచింది. విగ్రహావిష్కరణ అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ మహాత్మా గాంధీ విగ్రహం ఇరు దేశాల మధ్య స్నేహబంధానికి చిరస్థాయి ప్రతీకగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శాంతి, సహనం, మానవత్వం వంటి విలువల పట్ల భారత్, ఉత్తర మాసిడోనియా ఉమ్మడి నిబద్ధతను ఈ విగ్రహం ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ప్రపంచానికి అందించిన అహింస, సత్యం, సామరస్య సందేశాలు నేటికీ సమకాలీనమని రాష్ట్రపతి తెలిపారు. దేశాల మధ్య పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం, మానవీయ విలువలను బలోపేతం చేయడంలో గాంధీ సిద్ధాంతాలు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. స్కోప్జే మ్యూజియంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహం ద్వారా భారతీయ సంస్కృతి, చారిత్రక వారసత్వం, గాంధేయ తత్వం గురించి అంతర్జాతీయ సమాజానికి మరింత అవగాహన కలుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ఇరు దేశాల సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. భారత్--ఉత్తర మాసిడోనియా మధ్య దౌత్య, ఆర్థిక, విద్య, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని



ఈ సందర్భంగా వెల్లడించారు. పరస్పర సహకారంతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఇరు దేశాల నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇరు దేశాల ఉన్నతాధికారులు, దౌత్యవేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ భారత్--ఉత్తర మాసిడోనియా స్నేహానికి చిరస్థాయి గుర్తుగా నిలవడంతో పాటు ప్రపంచ శాంతి, సహనం, మానవత్వ విలువలకు మరోసారి బలమైన సందేశాన్ని అందించిందని అభిప్రాయపడ్డారు.

# సమాన, సమర్థ ఆరోగ్య వ్యవస్థలే ప్రధాన లక్ష్యం

న్యూఢిల్లీ, జూలై 22 : బ్రిక్స్ సభ్య దేశాల మధ్య ఆరోగ్య రంగ సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి సీనియర్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్య దేశాల ప్రతినిధులు ఉమ్మడి ఆరోగ్య ప్రాధాన్యతలు, భాగస్వామ్యాన్ని విస్తరించడం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. బ్రిక్స్ ఆరోగ్య విభాగానికి భారత్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. ఆరోగ్య సేవలను మరింత సమానంగా, సమర్థవంతంగా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే అంశంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. సభ్య దేశాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రతినిధులు నొక్కిచెప్పారు. ప్రజారోగ్య సవాళ్లను ఎదుర్కోవడంలో పరస్పర అనుభవాల మార్పిడి, వైద్య పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఆరోగ్య విధానాల సమన్వయంపై కూడా సమావేశంలో అభిప్రాయాలు



పంచుకున్నారు. ఆరోగ్య రంగంలో దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి సభ్య దేశాలు తమ కట్టుబాటును పునరుద్ఘాటించాయి. ఈ చర్చలు త్వరలో జరగనున్న 16వ బ్రిక్స్ ఆరోగ్య మంత్రుల సమావేశానికి పునాది వేస్తాయని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. మంత్రుల సమావేశంలో చర్చించాల్సిన ప్రధాన అంశాలపై సీనియర్ అధికారులు సమగ్ర కార్యాచరణకు రూపురేఖలు సిద్ధం చేసినట్లు వెల్లడించింది. భారత్ అధ్యక్షతలో జరుగుతున్న బ్రిక్స్ ఆరోగ్య కార్యక్రమాలు సభ్య దేశాల మధ్య విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా ఆరోగ్య రంగంలో ఉమ్మడి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో సమిష్టి కృషికి భారత్ ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు సమాన అవకాశాలు కల్పించే, విపత్తులను సమర్థంగా ఎదుర్కొనే, భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉండే ఆరోగ్య వ్యవస్థల నిర్మాణమే బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యమని సమావేశంలో స్పష్టం చేశారు. ఆరోగ్య రంగంలో అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజల సంక్షేమానికి కలిసి పనిచేయాలని సభ్య దేశాలు నిర్ణయించాయి.

## ఛలో లోక్‌భవన్‌లో కాంగ్రెస్ నిరసన




హైదరాబాద్, జూలై 22 : నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో విద్యార్థులు, యువజన సంఘాలు చేపట్టిన నిరసనలకు మద్దతుగా నిలిచిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం మండిపడింది. ఈ అరెస్టులను నిరసిస్తూ బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో లోక్‌భవన్ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మహమ్మద్ అజారుద్దీన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు, వేలాది మంది కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం సమీపంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు ధర్నా చేపట్టారు. చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేసిన అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా లోక్‌భవన్ వైపు కదిలారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు దేశవ్యాప్తంగా నీట్ ప్రశ్నపత్రం లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై పోలీసు బలగాలను ప్రయోగించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును హరించడం సమర్థనీయం కాదన్నారు.ప్రజల సమస్యలను లేవనెత్తే ప్రతిపక్ష నాయకులను, విద్యార్థులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, విద్యార్థుల ఆందోళనలను గౌరవించి వారికి న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ నిర్వహించాలని, స్వతంత్ర దర్యాప్తుకు ఆదేశించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని వారు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.

## నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే భోజ్జు

### గ్రామాల్లో మంచి నీటిని అందించే లక్ష్యంగా ముందుకు వస్తున్న స్వచ్ఛంద సంస్థలను అభినందించిన ఎమ్మెల్యే

ఉట్నూర్, జూలై 22(ప్రజా ముద్ర న్యూస్) :గ్రామాల్లో మంచి నీటిని అందించడమే లక్ష్యంగా బుధవారం నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచి నీటి వాటర్ ప్లాంట్ ను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు.. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి శుద్ధ జల కేంద్రాలను నెలకొల్పడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ ఆర్ఓ ప్లాంట్‌లో ఐయోనైజేషన్ వంటి అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో విభిన్న దశలలో నీటిని శుద్ధి చేస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజలకు స్మార్ట్ కార్డుల ద్వారా 20 లీటర్ల క్యాన్లలో రక్షిత మంచినీరు సులభంగా అందుబాటులోకి రానుందని చెప్పారు. కేవలం బోరు నీటిని శుద్ధి చేయడమే కాకుండా, ప్లాంట్ నుండి వచ్చే వ్యర్థ నీటిని సమీపంలోని ప్రభుత్వ వసతి గృహాల వినియోగానికి మళ్లించడం ఎంతో మంచి పరిణామమని ప్రశంసించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులకు ఎంతగానో మేలు చేస్తాయని, రాబోయే 20 నుండి 30 రోజుల వరకు పంటలకు నీటి కొరత ఉండదని హర్షం వ్యక్తం చేశారు. అయితే వర్షాల అనంతరం ఎండలు కాసే అవకాశం ఉన్నందున డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలంతా ముందస్తు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం తప్పనిసరిగా "డ్రై డే" పాటించాలని, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.





## ఢిల్లీ విద్యార్థుల నిరసనలు -- బీజేపీ ప్రభుత్వానికి ముందస్తు హెచ్చరిక

### ప్రజా గొంతుకను తక్షణమే ఆలకించాలి..

న్యూఢిల్లీ, జూలై 22(ప్రజా ముద్ర న్యూస్) :దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల విద్యార్థులు, యువత పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి చేపట్టిన నిరసనలు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వానికి ఒక స్పష్టమైన మరియు తీవ్రమైన హెచ్చరిక అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజాస్వామ్యంలో క్షేత్రస్థాయి సంకేతాలను, మారుతున్న ప్రజల మనోభావాలను సకాలంలో గ్రహించడం అధికారంలో ఉన్న ఏ పార్టీకైనా అత్యంత కీలకమని, వీటిని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని స్పష్టం చేస్తున్నారు.విద్యార్థుల అసంతృప్తి అనేది ఉపరితలంపై శాంతంగా కనిపిస్తూనే లోపల రగిలే అగ్నిపర్వతం లాంటిదని, యువత వీధుల్లోకి వచ్చి గళం విప్పుతున్నారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి భారీ జనసమీకరణ వెనుక ప్రజల ఆవేదన, ఒక బలమైన సందేశం దాగి ఉంటాయని, ఆ సందేశాన్ని గుర్తించి తక్షణమే సరిదిద్దుబాటు చర్యలు చేపట్టడంలో విఫలమైతే పార్టీ పునాదులే కదిలిపోతాయని హెచ్చరించారు. ఢిల్లీలో ఎగిసిపడుతున్న ఈ నిరసన జ్వాలలను సాధారణ ఘటనగా కొట్టిపారేయకుండా, బీజేపీ కేంద్ర నాయకత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల, యువత సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు.



## హనుమకొండలో కాంగ్రెస్ మహా ధర్నా

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నిరసన

### పలువురు ఎమ్మెల్యేలు, నాయకుల సంఘీభావం

### నీట్ వ్యవహారంపై కేంద్రం బాధ్యత వహించాలని డిమాండ్

హనుమకొండ, జూలై 22 : లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహణలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో బాధ్యులపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశాల్లో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని అన్నారు.



శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు విమర్శించారు. ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన శాంతియుత నిరసన హక్కును గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలు సమర్థనీయం కాదని పేర్కొన్నారు. నిరసనల సందర్భంగా అదుపులోకి తీసుకున్న విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. వారి ఆరోగ్యం, భద్రతపై పూర్తి సమాచారం వెల్లడించాలని, విద్యార్థుల హక్కులను కాపాడే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని సూచించారు. విద్యార్థుల ఆశయాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.

ప్రజల సమస్యలు, విద్యార్థుల హక్కుల విషయంలో కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అన్యాయానికి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొంటూ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని తెలిపారు. మహా ధర్నాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నీట్ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.







# వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం వడ్డించిన డివైఈవో జాన్ రెడ్డప్ప

### సమాజ సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు

గోరంట్ల, : మండలం లోని చింతమానుపల్లి సమీపంలోని శ్రీ మంజుల వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో పెనుగొండ డివైఈవో జాన్ రెడ్డప్ప తమ వంతు సామాజిక బాధ్యతగా వృద్ధులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తల్లిదండ్రుల్లాంటి వృద్ధులకు అండగా నిలవడం గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. వృద్ధాశ్రమాలను అప్పుడప్పుడు సందర్శించి వారికి అవసరమైన సహాయం అందించడం ద్వారా వారు ఒంటరివారు కాదనే భరోసా కల్పించ వచ్చున్నారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి శుభ సందర్భాల్లో వృద్ధాశ్రమాల్లో ఒక పూట భోజనం ఏర్పాటు చేయడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.వృద్ధుల ఆశీర్వాదం జీవితానికి గొప్ప వరమని, వారిని ప్రేమగా పలకరించడం, వారి అవసరాలను తెలుసుకుని సహాయం చేయడం నిజమైన సమాజ సేవ అని అన్నారు. సేవా భావంతో ముందుకు వచ్చే దాతలు పెరిగితే వృద్ధాశ్రమాల నిర్వహణ మరింత సులభమవుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో డివైఈవో జాన్ రెడ్డప్పతో పాటు సీసీ దాదు పాల్గొన్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆయన సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# పారిశ్రామికాభివృద్ధి, భూసేకరణ మరియు హెచ్ ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి, :బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో కొనసాగుతున్న భూసేకరణ, ఏపీఐఐసీ పారిశ్రామిక పార్కులు మరియు హెచ్.ఎన్.ఎస్. ఎస్ ప్రధాన కాలువ ద్వారా 195 చిన్న నీటిపారుదల చెరువులకు నీటిని మళ్లించే పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాల్లో జరుగుతున్న ల్యాండ్ అక్విజిషన్ ప్రాజెక్టులు మరియు ప్రాజెక్టుల వారీగా సాధించిన ప్రగతిని అధికారులు వివరంగా వెల్లడించారు. చిలమత్తూరు మండలం టేకులోడు పరిధిలోని డీకేటీ మరియు ప్రభుత్వ భూములకు సంబంధించి 607.06 ఎకరాలకు ఎక్స్-గ్రేషియా ఆమోదించగా, రూ. 76.85 కోట్లకు పైగా ప్రాసెస్ చేశారు,పట్టా భూముల సేకరణలో 132.21 ఎకరాలకు మార్కెట్ విలువ మరియు అవార్డులు ఆమోదించి, రూ. 23.18 కోట్లు చెల్లింపులకు ప్రక్రియ పూర్తయింది. మలుగురు వద్ద పారిశ్రామిక పార్క్ కోసం మొదటి విడత కింద 119.84 ఎకరాలకు గాను రూ. 15.25 కోట్లు ఎక్స్-గ్రేషియా ఆమోదించడమైనది. రెండవ విడత కింద సేకరించే భూముల ప్రతిపాదనలను పరిశీలిస్తున్నారు. కొండూరు పారిశ్రామిక పార్క్ (బ్లాక్-1 & బ్లాక్-2) పరిధిలోని 1,074 ఎకరాల భూమికి సంబంధించి చెట్లు, స్ట్రక్చర్ల వ్యాల్యుయేషన్ సర్వే పనులు వేగవంతం చేశారు. లేపాక్షి పరిధిలో కొత్తగా 313.31 ఎకరాల సేకరణకు గాను 30 రోజుల చట్టబద్ధమైన పబ్లిక్ నోటీసు ప్రచురించడమైనది. గౌడనహళ్లి గ్రామంలో పారిశ్రామిక పార్క్ కోసం 571 ఎకరాల భూసేకరణకు గాను డిడి ఆమోదం పొంది, పబ్లిక్ నోటీసు జారీ అయింది,ముదిగుబ్బ మండలం మర్తాడు, ఎస్. బండ్లపల్లి పరిధిలోని 224.35 ఎకరాల భూములకు డీకేటీ నోటీసులు జారీ చేసి, ఎక్స్-గ్రేషియా నివేదికల ఆమోద ప్రక్రియ కొనసాగుతోంది.



హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ నుండి గురుత్వాకర్షణ మరియు లిఫ్ట్ ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చిన్న నీటిపారుదల చెరువులకు నీరందించే పనులను ప్రత్యేకంగా సమీక్షించారు. మొత్తం విస్తరణ 6 మండలాల్లోని 37 గ్రామాల పరిధిలో 141.50 కిలోమీటర్ల మేర కాలువ పనులు చేపట్టగా, ఇప్పటివరకు 119.00 కి.మీ మేర సర్వే పూర్తయింది. 36 గ్రామాల్లో ఫీల్డ్ సర్వే పూర్తవగా, 26 గ్రామాల్లో సబ్‌డివిజన్ రికార్డుల పరిశీలన పూర్తయింది. 22 గ్రామాలకు సంబంధించి ఎంజాయ్‌మెంట్ నివేదికలను హెచ్ ఎన్ఎస్ఎస్ అధికారులకు అందజేశారు,కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి, నల్లమాడ, ఓడి చెరువు మరియు ఆమడగూరు మండలాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ముమ్మరంగా సాగుతోంది. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... కోర్టు వివాదాలు లేని మిగిలిన భూములకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన ఎక్స్-గ్రేషియా మరియు పరిహారం నిధులను ఆలస్యం లేకుండా విడుదల చేయాలన్నారు. పారిశ్రామిక పార్కుల భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ఏపీఐఐసీ అధికారులకు స్వాధీనం చేయాలి. నియోజకవర్గంలోని 195 చెరువులకు నీటి తరలింపు ప్రక్రియలో మిగిలి ఉన్న ఎంజాయ్‌మెంట్ సర్వేలను వెంటనే పూర్తి చేసి, పనులు ముందుకు సాగేలా రెవెన్యూ మరియు హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పర్యవేక్షక అధికారులు, ఆర్డీఓలు, ఏపీఐఐసీ అధికారులు, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఇంజనీర్లు మరియు తహశీల్దార్లు పాల్గొన్నారు.

# లేపాక్షికి రానున్న బ్రహ్మర్షి గరికపాటి నరసింహారావు

### లేపాక్షి ఆలయంలో గరికపాటి ఆధ్యాత్మిక ప్రవచనాలకు మార్గం సుగమం

### గరికపాటిని ఆహ్వానించిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాల్‌రావు

లేపాక్షి, :ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, బ్రహ్మర్షి, పద్మశ్రీ శ్రీ గరికపాటి నరసింహారావు గారిని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాల్ రావు హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరిగి వేణుగోపాల్ రావు లేపాక్షి శ్రీ వీరభద్రస్వామి ఆలయాన్ని సందర్శించి, లేపాక్షి గ్రామంలో భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించే విధంగా దివ్య ప్రవచనం నిర్వహించాలని గరికపాటి నరసింహారావు గారిని ఆహ్వానించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన గరికపాటి నరసింహారావు, "తప్పకుండా లేపాక్షికి వస్తాను. తగిన ఏర్పాట్లు చేసుకోండి" అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం పరిగి వేణుగోపాల్ రావు తమ దివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, అలాగే గత నెల రోజులుగా లేపాక్షి ఆలయంలో చేపట్టిన పలు ధార్మిక కార్యక్రమాలు, అభివృద్ధి పనుల వివరాలను గురువుగారికి వివరించారు. వివరాలను శ్రద్ధగా విన్న గరికపాటి నరసింహారావు, ఆలయ అభివృద్ధితో పాటు సమాజ సేవకు చేపడుతున్న



కార్యక్రమాలను అభినందిస్తూ, అవన్నీ విజయవంతం కావాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గరికపాటి నరసింహారావు గారు లేపాక్షి ఆలయ ఆహ్వానాన్ని సానుకూలంగా స్వీకరించి ఆశీర్వదించినందుకు పరిగి వేణుగోపాల్ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గోరంట్ల లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చర్యలు

### స్థల పరిశీలనకు ఏర్పాట్లు

గోరంట్ల, :పోలీసు శాఖకు ఆదాయం పెంచడం కోసం జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణం లోని పోలీస్ స్టేషన్ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు తిరుపతి ఐ ఓ సి ఎల్ జోనల్ అధికారుల నుండి అనుమతులు రావడంతోరెవిన్యూ అధికారులు స్థల పరిశీలన కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారుల ద్వారా తెలిసింది, దీంతో స్థలం పరిశీలన తో పాటు నిబంధనల మేరకు రెవిన్యూ అధికారులు నివేదికలు ఇవ్వాల్సి ఉంది.

# పి.కొత్తపల్లిలో ఎన్‌టీఆర్ ఆరోగ్య రథం సేవలు

### ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు



లేపాక్షి, :శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం కోడిపల్లి పంచాయతీ పరిధిలోని పి.కొత్తపల్లి గ్రామంలో బుధవారం ఎన్‌టీఆర్ ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య సేవలు అందించారు. గ్రామ ప్రజలకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సాధారణ వ్యాధులపై సలహాలు అందించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఆరోగ్య రథాన్ని వినియోగించుకొని వైద్య సేవలు పొందారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి గ్రామానికే చేరవేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎన్‌టీఆర్ ఆరోగ్య రథాన్ని నిర్వహిస్తోందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడిపల్లి పంచాయతీ నాయకులు, పి.కొత్తపల్లి గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ వైద్య సేవలను అందించిన ప్రభుత్వానికి, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఒడ్డు కింద పల్లి తండా అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



ముదిగుబ్బ,: ముదిగుబ్బ మండలం ఒడ్డు కింద పల్లి తాండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ముదిగుబ్బ ఎంపీడీవో హాజీవలి



ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని మరియు సరుకుల, గుడ్ల నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల్లో వచ్చే పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహా రాన్ని అందించాలని లేదంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. తదనంతరం గ్రామ పరిధిలోని పంచాయతీ బోర్ సమస్యను పంచాయతీ కార్యదర్శి బాబ్జాన్, ఎంపీడీవో హాజీవలి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు .

# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఉట్ల పరష కు ఏర్పాట్లు

గోరంట్ల, :గోరంట్ల మండలం లోని ఉమ్మడి మందలపల్లి పంచాయతీ పరిధిలోని గుంతపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేస్తున్నారు, ఈ సందర్భంగా 25-07-2026, న శనివారం జ్యోతుల మహోత్స వం ,ప్రదక్షిణ కార్యక్రమం,26-07-2026 న ఆదివారం బండ్ల కార్యక్రమం,27-07-2026 న సోమవారం ఉట్ల కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నారు, కావున శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవాల కార్యక్రమంలో భక్తాతు లందరూ పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.










# రాష్ట్రంలో మరిన్ని బీసీ గురుకులాలు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

బీసీ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల మంజూరు

కార్పొరేట్ విద్యా సంస్థల సీట్ల కంటే ఎంజేపీ సీట్లకే డిమాండ్ ఎక్కువ

ప్రస్తుత విద్యా సంవత్సరంలో 10 కొత్త గురుకులాల ఏర్పాటు చేశాం

6 బీసీ బాలికల గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్

వైసీపీ నాయకులు వాళ్లింటి ముందు రోడ్లు కూడా వేసుకోలేక పోయారు

వాళ్లా మిమ్మల్ని విమర్శించేది..?

✓ సన్నకోట బీసీ గురుకుల జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం లో మంత్రి సవిత

చెన్నేకొత్తపల్లి, :ప్రస్తుత విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో పది కొత్త మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలను ప్రారంభించామని, వచ్చే విద్యా సంవత్సరంలో మరిన్ని బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయబోతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి



శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థల సీట్ల కంటే ఎంజేపీ గురుకులాల సీట్లకే డిమాండ్ ఎక్కువ ఉందన్నారు. తమ ఇళ్ల ముందు రోడ్లు కూడా వేసుకోని వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం నసనకోట మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల జూనియర్ కళాశాలను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. నసన్నకోట బీసీ బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటుకు దివంగత నాయకులు పరిటాల రవి తన సొంత భూమి పది ఎకరాలను అందజేశార న్నారు. పరిటా రవి సేవా స్ఫూర్తి ఎందరికో మార్గదర్శకమన్నారు. నసన్నకోట బీసీ బాలికల గురుకుల పాఠశాలను తన సొంత నిధులు ఎమ్మెల్యే పరిటాల సునీత అభివృద్ధి చేస్తున్నార న్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు. బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్య, ఆహారం, రక్షణ కల్పిస్తోందన్నారు. బీసీ గురుకులాలు, హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. తరగతి గదులు, విశ్రాంతి గదుల్లో దోమలు చొరబడకుండా దోమ తెరలు ఏర్పాటు చేశామన్నారు.రుచికరమైన భోజనం అందించేలా సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**ఎంజేపీ సీట్లకే డిమాండ్ ఎక్కువ...**

అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా గురుకుల విద్య నాంది పలికారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలను, కళాశాలలను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నార న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన 2014 నాటికి నవ్యాంధ్రప్రదేశ్ లో కేవలం 32 బీసీ గురుకులాలు మాత్రమే ఉండేవన్నారు. 2014-19 మధ్య 75 బీసీ గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్తగా మరో కొత్తగా పది ఎంజేపీ స్కూళ్లను ప్రారంభించామన్నారు. వాటిలో అయిదు రాయలసీమలోనూ, మరో అయిదింటిని ఉత్తరాంధ్రలోనూ ఏర్పాటు చేశామన్నారు. వాటితో పాటు ఆరు బాలిక బీసీ గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. నసన్నకోట బీసీ గురుకులాన్ని కూడా జూనియర్ కళాశాల అప్ గ్రేడ్ చేశామన్నారు. ఇవేకాక వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త బీసీ గురుకులాలు ఏర్పాటు చేయను న్నామని, డిమాండ్ ఉన్నచోట్ల వాటిని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థల కంటే ఎంజేపీ గురుకులాల సీట్లకే డిమాండ్ అధికంగా ఉందని మంత్రి సవిత తెలిపారు.

**వాళ్లా మిమ్మల్ని విమర్శించేది...**

తమ ఇళ్ల ముందు రోడ్లు కూడా వేసుకోలేని వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపైనా, తమపైనా విమర్శలు గుప్పించడం విడ్డూరంగా ఉందని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో గతంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. నేడు తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎందరు బిడ్డలు ఉంటే అందరికీ రూ.13 వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. 67.47 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి కలిగేలా రూ.10,120.78 కోట్లను 42,70,802 మంది తల్లుల ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. విద్యా మిత్ర కిట్లను కూడా ఇప్పటికే పంపిణీ చేశామన్నారు. ఎంజేపీ గురుకులాల్లో క్రీడల అభివృద్ధి కోసం స్పోర్ట్స్ కిట్లు కూడా పంపిణీ చేశామని మంత్రి సవిత తెలిపారు.

## రోడ్డు విస్తరణ పేరుతో పేదలకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదు

మలక వేముల టిడిపి గ్రామ కార్యదర్శి బండి మల్లికార్జున హైవే సూపరిండెంట్ ను అడ్డుకున్న గ్రామస్తులు

ముదిగుబ్బ,: ముదిగుబ్బ మండలం, మలక వేముల క్రాస్ గ్రామం నడి బొడ్డు నుంచి ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఆర్ అండ్ బి శాఖ కొలతలు చేపట్టడం దుమారం రేగింది. ఊరి మధ్యలో నుంచి ఫ్లైఓవర్ నిర్మాణం తో వాణిజ్య సముదా యాలు తీవ్రంగా దెబ్బతింటాయని అలాగే సుమారు 90 ఏళ్ల వరకు రోడ్ కటింగ్ లో పోవడంతో తీవ్రంగా నష్టపోతామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మలక వేముల క్రాస్ తెలుగుదేశం పార్టీ గ్రామ కార్యదర్శి బండి మల్లికార్జున, సూపరింటెండెంట్ ఆఫ్ నేషనల్ హైవేస్ ఎస్ ఈ తో మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నష్టం చేకూర్చే పనులు ఏమాత్రం చేయనివ్వమని హెచ్చరించారు. పేదలు భూ నిర్వాసితుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తే మాత్రం సహించేది లేదని పేర్కొన్నారు. ఆర్ అండ్ బి మరియు హైవే శాఖలు అత్యంత నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయని ప్రజల ఆస్తుల పై లెక్కలేని తనంతో వ్యవహ రిస్తున్నారని దుయ్య బట్టారు. సదరు విషయాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ మరియు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ల దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యామ్నాయ మార్గాలపై అన్వేషిస్తామని అప్పటివరకు ఎలాంటి రోడ్డు విస్తరణ కార్యక్రమాలు చేపట్టరాదని హితవు పలికారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బండి మల్లికార్జున తో పాటు ఆదినారాయణ రెడ్డి, జయమ్మ, సరోజమ్మ, సుబ్బారెడ్డి, సాయినాథ్ రెడ్డి మరియు ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సాగునీటి చెరువుల అభివృద్ధే లక్ష్యం

సంఘాల అధ్యక్షులతో మంత్రి సవిత సమీక్ష

రూ.3 కోట్లతో పెనుకొండ నియోజకవర్గం లో సాగునీటి చెరువుల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం మంత్రి సవిత

పెనుకొండ, :సాగునీటి చెరువుల అభివృద్ధే లక్ష్యం మని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత సాగునీటి చెరువు సంఘాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని సాగునీటి చెరువుల పరిస్థితి, రైతులకు సాగునీటి అందుబాటు, చెరువుల నిర్వహణ, అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు.మంత్రి సవిత మాట్లాడుతూ, పెనుకొండ నియోజకవర్గంలో సుమారు రూ. 3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న చెరువుల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ పనుల ద్వారా చెరువుల నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు రైతులకు సాగునీటి సమస్యలు తగ్గి వ్యవసాయ ఉత్పాదకత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.అలాగే, చెరువు సంఘాల అధ్యక్షులు గ్రామ స్థాయిలో సమన్వయంతో పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించి, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నియోజక వర్గ వ్యాప్తంగా చెరువుల అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు, సమస్యలను సంఘాల అధ్యక్షులు మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సాగునీటి చెరువు సంఘాల అధ్యక్షులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## గాయని జానకి మృతి కళారంగానికి తీరని లోటు

ప్రపంచం లోనే ఆమె గానం ప్రతి గుండెల్లో పదిలం

గోరంట్ల, లేపాక్షి టైమ్స్:ప్రపంచం లోనే ప్రతి హృదయం లో నిలిచిపోయేలా గాయని జానకి గానం పదిలంగా నిలచి పోయిందని రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ పులేరు సోమ శేఖర్ తెలిపారు, పట్టణం శ్రీ సత్య సాయి భజన మందిరంలో గాయని జానకి కి మౌనం పాటించి, ఘన నివాళులు అర్పించారు,17 భాషలలో వేలాది పాటలు పాడుతూ, దేవుడిని కూడా మెప్పించే విధంగా ఆమె గానం భూమి ఉన్నంత వరకు నిలచి పోతుందని తెలిపారు,అనంతరం భక్తులకు, ప్రజలకు సోమశేఖర్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సుబ్బరాయుడు, రత్నమయ్య శెట్టి, నరేంద్ర రాయల్ , నాగభూషణం, రాజన్న,కృష్ణ మోహన్, జయ చంద్ర, సూరి, కార్తీక్ తో పాటు సత్య సాయి భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుకు భరోసా తల్లికి వందనం

## అర్హులైన ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం'.. నిధుల జమపై

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కురుబ సాధికారత డైరెక్టర్ కునుకుంట్ల రాగే ఎల్లప్ప గౌడ్ హర్షం



తాడిమర్రి,: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం కింద బుధవారం నుంచి అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ. 13 వేల చొప్పున నిధులను జమ చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కురుబ సాధికారత డైరెక్టర్ కునుకుంట్ల రాగే ఎల్లప్ప గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సమన్వయంతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని, ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా ప్రతి విద్యార్థికి ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోందన్నారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తోందని పేర్కొన్నారు.

తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం రూ. 15 వేల ఆర్థిక సహాయం మంజూరు చేస్తుండగా, అందులో రూ. 2 వేల మినహాయించి మిగిలిన రూ. 13 వేలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. తొలి విడతలో ఇప్పటికే యూడైస్‌లో నమోదైన విద్యార్థులకు నిధులు జమ చేస్తుండగా, కొత్తగా ఒకటో తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరిన విద్యార్థులకు రెండో విడతలో ఆగస్టు 30న నిధులు జమ చేయనున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్, ఎన్‌పీసీఐ మ్యాపింగ్ యాక్టివ్‌గా ఉండాలని, ఖాతా కూడా పనిచేసే స్థితిలో ఉండాలని సూచించారు. అర్హుల జాబితాను గ్రామ/వార్డు సచివాలయాల్లో పరిశీలించవచ్చని, పేరు లేకపోయినా లేదా వివరాల్లో తప్పులు ఉన్నా జూలై 22 నుంచి ఆగస్టు 3 వరకు ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అర్హత ధృవీకరణ అనంతరం అదనపు లబ్ధిదారుల జాబితా విడుదల చేసి, అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని కునుకుంట్ల రాగే ఎల్లప్ప గౌడ్ పేర్కొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

## క్యాన్సర్ బాధితురాలికి రూ.3.50 లక్షల తక్షణ ఆర్థిక సాయం


పుట్టపర్తి, : పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ సైదా బాను క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించాలని ఆమె కుటుంబ సభ్యులు,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను కలిసి వినతి పత్రం సమర్పించారు.వారి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సవితమ్మ వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) ద్వారా ఎల్ ఓ సి మంజూరు చేసేలా అధికారులను ఆదేశించారు. కేవలం 24 గంటల వ్యవధిలోనే రూ. 3,50,000 విలువైన సి ఎం ఆర్ ఎఫ్, ఎల్ ఓ సి మంజూరై, ప్రస్తుతం తిరుపతిలోని అప్లర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న షేక్ సైదా బాను తరపున ఆమె భర్త షేక్ అజంతుల్లాకు అందజేశారు. ఈ సందర్భంగా షేక్ అజంతుల్లా మాట్లాడుతూ, తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి అత్యంత వేగంగా స్పందించి రూ. 3.50 లక్షల సి ఎం ఆర్, ఎల్ ఓ సి ఎఫ్,మంజూరు చేయించిన మంత్రి సవితమ్మకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ క్లిష్ట సమయంలో అండగా నిలిచిన మంత్రి సవితమ్మతో పాటు కూటమి ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.



# ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్) పురోగతిపై జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

హిందూపురం,: జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక సవరణ కార్యక్రమం--2026) పురోగతిని గౌరవ జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు, ఈ సందర్భంగా 157--హిందూపూర్ శాసన సభ నియోజకవర్గ పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించి, పోలింగ్ స్టేషన్ వారీగా కొనసాగుతున్న సర్ (అనమాలీస్) ఎలా చేస్తున్నారో సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంపిణీ, స్వీకరణ, డిజిటలైజేషన్, ఎలక్టర్ మ్యాపింగ్, ఏ ఎస్ డి, డి ఎస్ ఈ, ఎనో మలిస్ పరిష్కారం, ఫీల్డ్ వెరిఫికేషన్, ఓటరు వివరాల నమోదు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బి ఎల్ ఓ లు నిర్వహించిన ఇంటింటి సర్వే, నమోదు చేసిన వివరాలు, సంబంధిత ఆధార పత్రాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ మరియు పోలింగ్ స్టేషన్ రికార్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈ సి ఐ) మార్గదర్శకాల మేరకు సర్ కార్యక్రమాన్ని నాణ్యత, పారదర్శకత, నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి జాబితాలో నమోదు చేయడంతో పాటు, అనర్హులైన నమోదులను నిబంధనల ప్రకారం పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న , ఏ ఎస్ డి, డి ఎస్ ఈ, మరియు ఎనిమాలీస్ లను అత్యంత ప్రాధాన్యతతో పూర్తిచేయాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ లో ఎన్నికల రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ సమయంలో తగిన ఆధారాలను తప్పని సరిగా సేకరించి, ప్రతి నమోదును ఎన్నికల సంఘం నిర్దేశించిన విధివిధానాలకు అనుగుణంగా మాత్రమే పూర్తి చేయాలని సూచించారు. సర్ కార్యక్రమానికి సంబంధించి నిర్దేశించిన గడువులను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రతి బి ఎల్ ఓ తన పోలింగ్ స్టేషన్ పరిధిలో పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి, ఎటువంటి పెండింగ్ లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తరువాత తహస్లీల్దార్ కార్యల యయము నందు మీటింగ్ నందు అనమాలిస్ పై బి ఎల్ ఓ లకు సూచనలు ఇచ్చారు ఈ మీటింగ్ నందు తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎం పీ డి ఓ, ఈ డి టి,మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎన్నికల సూపర్‌వైజర్లు, బి ఎల్ ఓ లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అమడగురు వార్డు సచివాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

## ఎస్.ఐ.ఆర్ ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియ పరిశీలన

## బి.ఎల్.ఓ యాప్‌లో అనోమలీస్ నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి

పుట్టపర్తి, :అమడగూరు వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక సమీక్ష ఎస్.ఐ.ఆర్ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ఏ విధంగా సాగుతోందనే వివరాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. డిజిటలైజేషన్ వేగం, ఎదురవుతున్న సాంకేతిక అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల నమోదు నమోదు ప్రక్రియలో అనోమలీస్ (తేడాలు/లోపాలు)ను గణనీయంగా తగ్గించేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలోని బూత్ లెవెల్ అధికారులు బి ఎల్ ఓ యాప్ నందు అనోమలీస్‌ను ఏ విధంగా పరిష్కరిస్తున్నారనే విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఎన్యూమరేషన్ ప్రక్రియను పక్కాగా, పారదర్శకంగా మరియు నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో అమడగురు ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ మారుతి ప్రకాష్ , స్థానిక ఎన్నికల విభాగం సిబ్బంది,వార్డు సచివాలయ ఉద్యోగులు, బి.ఎల్.ఓలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం,భారతీయ జనతా పార్టీ, రాహుల్ గాంధీ హత్య కు కుట్ర పన్నుతుంది

## సత్యసాయి జిల్లా కార్మిక ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్యాళ్ల కాటమయ్య



తాడిమర్రి: లోక సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారిని హత్య చేయడానికి కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ కుట్ర పందుతుందని కాంగ్రెస్ పార్టీ సత్యసాయి జిల్లా కార్మిక ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాళ్ల కాటమయ్య అన్నారు బుధవారంవారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నివాసం ముందు ధర్నా చేస్తున్న సందర్భంగా ఆయనపై పోలీసులు ధమనకాండ దౌర్జన్యంగా ఆయనపై దాడికి తెగబడ్డారు పార్లమెంటు ప్రతిపక్ష నేత అని చూడకుండా బిజెపి పెద్దలు కుమ్మక్కై ఆయనపై దాడికి ఉసుగలిపారు ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ చేసిన తప్పులకు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి భారతదేశంలో ఉన్న అటవీ సంపదను అంత అదానికి దోచిపెడుతున్నారు ఇప్పటికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ అయోధ్య రామాలయంలో 200 కోట్ల రూపాయల అవినీతి కుంభకోణం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ పరీక్షల లీకేజీ వ్యవహారంపై ఇటువంటి జు20 ఇంధనాలు కల్తీలో వాహనాలు తుప్పబడుతూ పలువురు కార్ల యజమానులు నిర్మొహమాటంగా విమర్శిస్తున్నారు భారతీయ జనతా పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని 2029 లో అధికారంలోకి రాలేమని బీజేపీ పెద్దలకు తెలిసిపోయింది 2029 లో రాహుల్ గాంధీ ప్రధానిగా చూడాలని ఈ దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారుఇప్పటికైనా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు బాధ్యత తీసుకొని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాని వెంటనే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ధర్మవరం లో రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమం

పుట్టపర్తి, :ధర్మవరం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు బుధవారం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4, యూ పి ఎస్ సి, ఏ పి పి ఎస్ సి, ఎస్ ఎస్ సి, రైల్వే, బ్యాంకింగ్, పోలీస్, రక్షణ రంగ ఉద్యోగాల గురించి సమగ్ర వివరణ ఇచ్చారు. సిలబస్, పరీక్షా విధానం, ప్రిపరేషన్ వ్యూహాలు, టైమ్ మేనేజ్‌మెంట్, ముఖ్యమైన అంశాలపై మరియు ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌కు అనుగుణంగా అవసరమైన స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం వాటి ప్రాముఖ్యతను తెలియ జేశారు.

నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత శిక్షణా కార్యక్రమాలు, స్కిల్ హబ్‌లు, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ నమోదు ప్రక్రియ గురించి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ, "డిగ్రీ, పాలిటెక్నిక్ చదువుతున్న సమయం నుంచే ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలి. క్రమం తప్పకుండా దినపత్రికలు చదవడం, కరెంట్ అఫైర్స్‌పై పట్టు సాధించడం చాలా ముఖ్యం" అని సూచించారు,"కేవలం డిగ్రీ సర్టిఫికెట్ ఉంటే సరిపోదు. ఉద్యోగం సాధించాలంటే సాంకేతిక నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్ తప్పనిసరి. జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో అందిస్తున్న ఉచిత కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి" అని పిలుపు నిచ్చారు, ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ సురేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ప్రతి నెలా కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. సదస్సు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా, స్ఫూర్తిదాయకంగా సాగిందని పలువురు విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సూర్య నారాయణ మరియు కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు పాల్గొన్నారు.



## సంక్రాంతి రేసు నుంచి చిరంజీవి ఔట్.. !



ఒకప్పుడు సంక్రాంతి అంటే తెలుగు సినీ పరిశ్రమకు పెద్ద పండుగగా భావించేవారు. ఆ సీజన్‌లో సినిమా విడుదలైతే భారీ వసూళ్లు ఖాయమనే నమ్మకం నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లలో ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఒకేసారి పలువురు స్టార్ హీరోల సినిమాలు బరిలోకి దిగుతుండటంతో థియేటర్ల కోసం తీవ్ర పోటీ నెలకొంటోంది. ఫలితంగా స్క్రీన్లు పంచుకోవాల్సి రావడం, కలెక్షన్లు విడిపోవడం వల్ల ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## స్పిరిట్ బిగ్ అప్‌డేట్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం స్పిరిట్ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచి ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, తాజాగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షూటింగ్ పురోగతిపై కీలక సమాచారం వెల్లడించారు. అమెరికాలోని నార్త్ కరోలినాలో జరిగిన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా, అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'స్పిరిట్' అప్డేట్‌ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా పాల్గొన్నారు. వేదికపై మాట్లాడిన సందీప్ రెడ్డి వంగా, 'స్పిరిట్' చిత్రీకరణ ఇప్పటికే 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమా ప్రతి ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందిస్తున్నామని, ప్రభాస్ అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సందీప్ చేసిన ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటున్నారు.

## రూ.100 కోట్ల మార్క్ దాటలేదా?



మూడేళ్ల విరామం తర్వాత సమంత నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసింది. నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ లేడీ ఓరియెంటెడ్ చిత్రాన్ని సమంతతో పాటు ఆమె భర్త రాజ్ నిడిమోరు నిర్మించగా, రాజ్ కథ, స్క్రీన్‌ప్లేను అందించారు. విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ దక్కించుకున్న ఈ చిత్రం విడుదలై 32 రోజులు అవుతున్నా ఇంకా కొన్ని థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఇదే సమయంలో ఓటీటీలో కూడా స్ట్రీమింగ్ అవుతూ మంచి ఆదరణను సొంతం చేసుకోవడం విశేషం. 'మా ఇంటి బంగారం'లో సమంత నటన, యాక్షన్, కామెడీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ఈ చిత్రాన్ని ఆదరించడంతో సినిమా భారీ విజయాన్ని అందుకుంది.తెలుగులో లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచిన ఈ చిత్రం, గతంలో అనుష్క, కీర్తి సురేష్ చిత్రాల పేరుమీద ఉన్న పలు రికార్డులను అధిగమించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో సమంత కమ్‌బ్యాక్ మరింత ఘనంగా నిలిచింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు రూ.99.51 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. కొన్ని ట్రేడ్ వెబ్‌సైట్లు ఇంకా రూ.100 కోట్ల మార్క్‌ను అధికారికంగా నమోదు చేయకపోయినా, చిత్రబృందం మాత్రం వారం రోజుల క్రితమే సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు ప్రకటించింది.సినిమా కలెక్షన్ల విషయంలో సమంత ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు సమాచారం. వాస్తవ వసూళ్లను మాత్రమే ప్రకటించాలని, మిస్ లీడ్ చేసే గణాంకాలు విడుదల చేయొద్దని ఆమె చిత్రబృందానికి సూచించినట్లు టాక్ వినిపిస్తోంది. అందుకే అధికారిక లెక్కలు, ట్రేడ్ అంచనాల మధ్య స్వల్ప తేడా కనిపిస్తోందని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ చిత్రం భారతదేశంలో సుమారు రూ.71.71 కోట్ల గ్రాస్, రూ.61.96 కోట్ల నెట్ వసూళ్లు నమోదు చేసినట్లు సమాచారం. విదేశాల్లోనూ అద్భుతమైన స్పందన లభించడంతో దాదాపు రూ.27.80 కోట్ల గ్రాస్ రాబట్టింది. దీంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఈ సినిమా విజయవంతమైన ప్రస్థానం కొనసాగిస్తోంది. 'మా ఇంటి బంగారం' నిర్మాణ వ్యయం సుమారు రూ.30 కోట్ల వరకు ఉన్నట్లు సినీ వర్గాల అంచనా. అయితే డిజిటల్, శాటిలైట్, ఇతర నాన్-థియేట్రికల్ హక్కుల రూపంలోనే దాదాపు రూ.35 కోట్ల ఆదాయం రావడంతో విడుదలకు ముందే సినిమా లాభాల్లోకి వెళ్లిందని సమాచారం.

## పూజా హెగ్డేకు షాక్.. !



దళపతి విజయ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జన నాయగన్' చిత్రం గురువారం (జూలై 23) ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ నటించిన తొలి చిత్రం కావడంతో పాటు, ఆయన కెరీర్‌లో చివరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో దర్శకుడు హెచ్. వినోద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.ఇప్పటికే 'జన నాయగన్' చిత్రం తెలుగులో ఘన విజయం సాధించిన 'భగవంత్ కేసరి' కథ ఆధారంగా రూపొందిందనే ప్రచారం జరిగింది. తాజాగా దీనిపై స్పందించిన దర్శకుడు హెచ్. వినోద్, ఆ వార్తల్లో కొంత నిజం ఉందని అంగీకరించారు.అయితే ఇది పూర్తిస్థాయి రీమేక్ కాదని, కథలో అనేక మార్పులు చేసినట్లు స్పష్టం చేశారు. మొదటి భాగంలో సుమారు 60 శాతం, రెండో భాగంలో 20 శాతం మాత్రమే మూల కథ ప్రభావం ఉంటుందని, మొత్తంగా 50 శాతం మాత్రమే 'భగవంత్ కేసరి' నుంచి తీసుకున్నామని వెల్లడించారు. అయితే అందరి దృష్టిని ఆకర్షించిన విషయం హీరోయిన్ పూజా హెగ్డే పాత్ర గురించే. 'భగవంత్ కేసరి'లో కాజల్ అగర్వాల్ డాక్టర్ పాత్రలో కనిపించగా, 'జన నాయగన్'లో పూజా హెగ్డే జర్నలిస్టు (ప్రెస్ రిపోర్టర్) పాత్రను పోషించిందని వినోద్ తెలిపారు. అంతేకాదు, సినిమాలో విజయ్‌తో ఆమెకు రొమాంటిక్ ట్రాక్ లేదని, ప్రేక్షకులు ఊహించినంత స్క్రీన్ స్పేస్ కూడా ఉండదని స్పష్టం చేశారు.స్క్రిప్ట్ సిద్ధం చేసిన సమయంలో పూజా హెగ్డే పాత్రకు మరిన్ని కీలక సన్నివేశాలు రాసినప్పటికీ, సినిమా నిడివి పెరగడంతో వాటిలో చాలావాటిని చిత్రీకరించలేకపోయామని వినోద్ వెల్లడించారు. ఈ కారణంగా పూజా పాత్ర పరిమితమైందని, అందుకు ఆమెకు వ్యక్తిగతంగా క్షమాపణలు కూడా చెప్పానని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో వరుస పరాజయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పూజా హెగ్డేకు 'జన నాయగన్' కీలక చిత్రంగా భావించారు. విజయ్ చివరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్ తన కెరీర్‌కు మళ్లీ ఊపు తీసుకొస్తుందని అభిమానులు ఆశించారు. అయితే రిలీజ్‌కు ముందే దర్శకుడు చేసిన ఈ వ్యాఖ్యలు పూజా అభిమానులను కొంత నిరాశకు గురిచేస్తున్నాయి. మరోవైపు, రాజకీయ నేపథ్యం, యాక్షన్ అంశాలతో రూపొందిన ఈ చిత్రంలో విజయ్ నటన, కథలో చేసిన మార్పులు, కొత్త ట్రీట్‌మెంట్ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. భారీ అంచనాల నడుమ విడుదలవుతున్న 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో చూడాలి.

## ఏఐజీ మెడికల్ బులెటిన్‌లో కీలక వివరాలు



నటసింహం, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం చీదీఖ111 షూటింగ్ సందర్భంగా గాయపడిన విషయం అభిమానుల్లో ఆందోళన కలిగించింది. రాజమండ్రి సమీపంలో జరుగుతున్న సినిమా చిత్రీకరణలో యాక్షన్ సన్నివేశం చిత్రీకరిస్తుండగా ఆయన ఎడమ మోకాలికి గాయం కావడంతో వెంటనే వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. ఏఐజీ ఆస్పత్రి విడుదల చేసిన అధికారిక మెడికల్ బులెటిన్ ప్రకారం, బాలకృష్ణ ఎడమ మోకాలి చుట్టూ ఉన్న కణజాలాల్లో రక్తం గడ్డకట్టడం, వాపు వంటి లక్షణాలు కనిపించాయి. ఈ పరిస్థితి కండరాల చీలిక (మజిల్ టియర్) ఉండే అవకాశాన్ని సూచిస్తోందని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆర్థోపెడిక్ నిపుణుల పర్యవేక్షణలో ఆయనకు పూర్తి స్థాయి క్లినికల్, డయాగ్నస్టిక్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.బాలకృష్ణ గత వైద్య చరిత్రను కూడా పరిగణనలోకి తీసుకుని, ఆర్థోపెడిక్, స్పోర్ట్స్ మెడిసిన్, ఇతర విభాగాల నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ వైద్య బృందం ఆయన ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తోంది.

## నాకు ఎలాంటి ఆపరేషన్ జరగలేదు

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇటీవల చేసిన సోషల్ మీడియా పోస్ట్ దేశవ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన సంగతి తెలిసిందే. శస్త్రచికిత్స, ఐసీయూ, కోలుకునే ప్రక్రియ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలతో అమితాబ్‌కు సర్జరీ జరిగిందని అభిమానులు భావించారు. అయితే ఈ ప్రచారాలపై తాజాగా ఆయన స్వయంగా స్పందిస్తూ పూర్తి క్లారిటీ ఇచ్చారు. బిగ్ బీ మంగళవారం తన బ్లాగ్‌లో శస్త్రచికిత్స అనంతరం కోలుకోవడం ఎంత కష్టమో వివరిస్తూ ఓ పోస్ట్ చేశారు. దీంతో ఆయన ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందారని, సర్జరీ చేయించుకున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పోస్టు వెనుక అసలు ఉద్దేశాన్ని అమితాబ్ వివరించారు.నాకు ఎలాంటి శస్త్రచికిత్స జరగలేదు. నేను పూర్తిగా ఆరోగ్యంగానే ఉన్నాను. నా పోస్ట్‌ను చాలా మంది తప్పుగా అర్థం చేసుకున్నారు అని ఆయన స్పష్టం చేశారు.

Edited, Printed And Published Owned By K. Naresh Kumar, Flat No: 309/2, Krishna Plaza, Khairatabad, Hyderabad-50004. TELANGANA STATE, Website: www. prajamudra.Com, Email:mudranewstelugu@gmail.com, cell: 9573800809